1. గాయత్రీ నవవిధ సిద్ధులు

గాయత్రీమంత్రంలో 24 అక్షరాలు, 9 శబ్దాలూ ఉన్నాయి. 24 అక్షరాలలో దాగి ఉన్న శక్తులు, సిద్ధులు 24 అవతారాల క్రియాకలాపాలు, ప్రతిపాదనలలో అలంకారిక రూపంతో కథలు, పురాణాల శైలిలో చెప్పారు. దానివల్ల వారేం చెప్పారు, మనం పొందగలిగిందేమిటి, అదంతా అవతారలీలా ప్రకరణంలో వివరించారు. వాటిని ధ్యానపూర్వకంగా చదివిలోతుగా అర్థంచేసుకోవాలి.

దత్తాత్రేయ భగవానుని 24 మంది గురువులు గాయత్రీమంత్రంలోని 24 అక్షరాలే. వాటిని గురించిన సందేహాలు, సమాధానాలు ఏ ప్రజ్ఞా సూత్రాలలో లభిస్తాయో అవి గాయత్రీ మంత్రంలోని అక్షరాలలో నిండి ఉన్న బ్రహ్మ విద్య సార, సందర్భాలను గూడా చెప్పారు. అగణితమైన దేవతలలో 24 మంది ప్రముఖులు. ఋషి సముదాయంలోగూడా ప్రాముఖ్యత 24 మందికే. యోగాభ్యాస, తపశ్చర్యల ధారలు 24. వాటి భేద, ఉపభేదాల క్రమ, విస్తార సాధన సంప్రదాయాలు నడుస్తూనే ఉన్నాయి.

శబ్దాల దృష్టిలో గాయత్రీమంత్రం 9 భాగాలుగా విభజించారు. ఈ విభజన భక్తియోగంలో నవవిధభక్తి మార్గాలుగా చెప్పారు. యోగులు వాటినే నవవిభూతులుగా లెక్కిస్తారు. శక్తి సంప్రదాయంలో నవదుర్గలున్నాయి. కర్మకాండ పరంపరలో యజ్ఞోపవీతంలోని తొమ్మిదిపోగులను సారతత్వంగా ప్రతీకరూపంలో ధారణ చేస్తున్నాము. రత్నాలు తొమ్మిది. సద్గుణాలు తొమ్మిది. "నవగుణ పరమపునీత తుంహారే" గాయత్రి బ్రాహ్మణులకు కామధేనువు. ఈ బ్రాహ్మణత్వం ఒక మానవీయ విశిష్ఠత. దీనికి ఎటువంటి వంశ విశేషంతోనూ సంబంధంలేదు. గాయత్రిలోగల నవ శబ్దాలను నవగుణాల రూపంలో తమవ్యక్తిత్వంలో సేకరించుకున్నవారే 9 సిద్ధులను, 9 విభూతులను పొందగలరు.

నవదుర్గల మాదిరిగానే వేదోక్త ప్రతిపాదనలో నవదేవతల వివరణ ఉన్నది. దీనినే గాయత్రీ నవశబ్దాల వామమార్గ, దక్షిణమార్గ విభజనగా పేర్కొంటారు. వీటిని అవలంబించటం వల్ల అంతఃక్షేత్రంలో తొమ్మిదిరకాల విశ్వాసాలు పెనవేసుకుంటాయి. వ్యవహారంలో 9 రకాల విశిష్టమైన గతి విధులు ఉత్పన్నమై కనిపిస్తాయి. వీటిని నిష్ఠలు, చేష్టలు అనిపిలుస్తారు. శబ్ద వర్గీకరణతో కలిసి ఉన్నసారం సంక్షేపంగా ఈ విధంగా గ్రహించాలి.

1) శబ్దం : తత్ = శక్తి, ఆద్యశక్తి; సిద్ధి = దివ్యదృష్టి
ఆస్థ (శ్రద్ధ) = తన్మయత్వం; నిష్ఠ = ఆస్తికత్వం.

2) శబ్దం : సవితుః = శక్తి = సావిత్రి = సిద్ధి= ఓజస్విత
శ్రద్ధ = పంచశీలములు, యమనియమాలు; నిష్ఠ= ఐశ్వర్యం

3) శబ్దం : వరేణ్యం= శక్తి= కుండలిని; సిద్ధి= అతీంద్రియశక్తి
శ్రద్ధ= తితీక్ష; నిష్ఠ = నియమనము.

4) శబ్దం = భర్గ= శక్తి= వేదమాత; సిద్ధి= ఉన్నతాశయాలు.
శ్రద్ధ = ప్రజ్ఞ; నిష్ఠ= సంపన్నత

5) శబ్దం = దేవస్య; శక్తి = దేవమాత; సిద్ధి = దైవానుగ్రహం
శ్రద్ధ = శుచిత్వం; నిష్ఠ = చరిత్ర (నడవడి)

6) శబ్దం = ధీమహి = శక్తి = విశ్వమాత; సిద్ధి= కీర్తి
శ్రద్ధ = ఔదార్యం; నిష్ఠ = అంశదానం

7) శబ్దం = ధియః = శక్తి = సరస్వతి; సిద్ధి = మేధా
శ్రద్ధ = దూరదృష్టి; నిష్ఠ = కాలీనత (అణకువ)

8) శబ్దం = యోనః= శక్తి= లక్ష్మి; సిద్ధి= సమృద్ధి
శ్రద్ధ = ఉత్కృష్టత

9) శబ్దం = ప్రచోదయాత్ = శక్తి= దుర్గ; సిద్ధి = బ్రహ్మవర్చస్సు;
శ్రద్ధ = తేజస్సు; నిష్ఠ = సహయోగం (సహకారం)

2. తత్ శబ్ద వివరణ

తత్ అంటే అతడు, ఆమె, అది, అని అర్థం. తత్‌శబ్దం ఒకదిశలో సంకేతం చూపే, అర్థంతో ఉపయోగించబడుతుంది. గాయత్రీమంత్రంలో 'తత్'శబ్దం భగవంతునికి సంకేతం. పరమాత్మవంక ధ్యానం ఆకర్షితం కావటం.

కేవలం సంకేతమాత్రంగా ఎందుకు చెప్పారంటే కారణం, పరమాత్మ విషయంలో ఎంత వర్ణించినా అది అసంపూర్ణమే. ఆయన మహిమ మనిషి బుద్ధి పరిమితికి మించినది. ఎంత వర్ణించినా అది పరమాత్మ దిశలో సంకేతం మాత్రమే. వ్రేలితో దూరంగా ఉన్న వస్తువుని అదిగో అది అని చూపటం. ఆ వస్తువును చూడటం

దర్శకుని కనులమీద, నేత్ర జ్యోతిమీద, ఆధారపడి ఉంటుంది. వ్రేలు చూపటంతో ఒక వస్తువు అక్కడ ఉన్నదని తెలుస్తుంది. గాయత్రిమొదటి పదంలో ఆ నియమాన్ని తెలుపటం జరుగుతున్నది. ఈశ్వరుని స్వరూపాన్ని వర్ణించటానికి బదులు కేవలం సంకేతం మాత్రమే చేయబడింది. ఆ పరమాత్మను చూడు! ఆ పరమాత్మ ఎటువంటివాడు, ఆయన జ్ఞానం శబ్దం, రూపం, రసం, గంధం, స్పర్శలయొక్క పాంచభౌతిక తన్మాత్రలతో గాకుండా, చూచేవారి అంతరాత్మ ద్వారా లభిస్తుంది. ఆత్మ ఎప్పుడైతే పరమాత్మ వద్దకు చేరుతుందో, అప్పుడు ఆపరమాత్మ రూపం తెలుస్తుంది. భాషయొక్క, లిపియొక్క అసమర్థత, పరిమితి, ధ్యానంలో ఉంచుకుంటూ గాయత్రి, పరమాత్మను 'తత్' శబ్దంతో వేలు చూపి నిర్దేశిస్తుంది. ఎవరైతే ఆయన మహత్వాన్ని తెలుసుకుంటారో, వారు స్వయంగా ఆయన స్వరూపాన్ని తెలుసుకోటానికి ప్రయత్నంచేసి దానిని పొందుతారు.

క్రింది ప్రమాణాలలో 'తత్'శబ్దం ఈశ్వరునికే ఉపయోగించబడింది. అదే ఇక్కడ చూపబడింది.

తచ్ఛబ్దేన ప్రత్యగ్భూతం స్వతః సిద్ధం
పరం బ్రహ్మోచ్యతే – శంకరభాష్యం.

'తత్' శబ్దముతో ప్రత్యక్షము, స్వతః సిద్ధమునైన బ్రహ్మము చెప్పబడింది.

తదతి అవ్యయం పరోక్షార్థే – సాంఖ్యభాష్యం. 'తత్' శబ్దము పరోక్షార్థంలో అవ్యయవాచకము. దృష్టిగోచరము కానిది పరోక్షార్థము.

తచ్ఛబ్దః స్వబుద్ధి భేదకృతః అతిదూరతమే
అత్యుత్కర్షాఖ్యే ర్థేవర్తతే – విష్ణుభాష్యం.

'తత్' శబ్దము బుద్ధి కృతార్థంతో అతిదూరము, అతిశ్రేష్ఠము అనే అర్థం కలిగినది.

ఓం తత్సదితి నిర్దేశోబ్రహ్మణస్త్రి విధః స్మృతః – భగవద్గీత 17/23

ఓం, తత్, సత్, ఈమూడూ బ్రహ్మాండ నాయకుడైన పరబ్రహ్మమును గురించి చెప్పబడినవి. తత్ పరబ్రహ్మ స్వరూపం.

తత్, తస్య సర్వాషు శ్రుతిషు ప్రసిద్ధ

'తత్' సర్వశ్రుతులలో ప్రసిద్ధుడైన వానిపేరు.

తదిత్యనభిసంధ్యాయ ఫలం యజ్ఞతపః క్రియాః
దానక్రియాశ్చ వివిధాః క్రియంతే మోక్ష కాంక్షిభిః – భగవద్గీత – 17/25

యజ్ఞ, తపో, దాన ఇత్యాదిక క్రియలయొక్క ఫలము నాశించక, తత్ (పరమాత్మ)ను లక్ష్యం చేసుకుని ముముక్షువులు ప్రవర్తిస్తారు.

తద్బుద్ధయస్తదాత్మాన స్తన్నిష్ఠాస్తత్పరాయణాః
గచ్ఛన్త్య పునరావృత్తిం జ్ఞాన నిర్ధూత కల్మషాః – భగవద్గీత – 5/17

తత్, అంటే ఈ పరమాత్మ రూపంలో ఎవరిబుద్ధి, ఆత్మ, ప్రతిష్ఠ, పరాయణత ఉంటాయో, ఆతడు జ్ఞానంద్వారా పాపరహితుడై పరమగతిని పొందుతాడు.

గాయత్రీమంత్రం 'తత్' శబ్దంతో మొదలవుతుంది. ఈ ప్రారంభిక శబ్దంలో ఈశ్వరుని వంక సంకేతం చేయటం జరిగింది. ఎందుకంటే, ఈ పరబ్రహ్మ పరమాత్మయొక్క సర్వవ్యాపకత్వాన్ని ధ్యానంలో ఉంచుకుని సాధకుడు పోలీసు వానిముందు దొంగ గూడా దుష్కర్మ చేయటానికి సాహసం చేయనట్లు, పాపకర్మల నుండి రక్షించుకోవాలి. ఆ పరమాత్మను ఇందువల్ల గూడా గుర్తుంచుకోవటం అవసరం. ఎందుకంటే ప్రతియొక్క జడ, చేతనములతోపాటు సద్భావనా పూర్వకమైన సద్వ్యవహారం చేయాలని సాధకుడు నిరంతరం ధ్యానంలో ఉంచుకోవాలి.

3. సవితుః శబ్ద వివేచన

సవిత అంటే మామూలుగా సూర్యుడని అర్థం చేసుకుంటున్నాం. ఎందుకంటే ఆయన ప్రత్యక్షంగా తేజస్వి ప్రకాశవంతుడు. కాని పరమాత్మయొక్క ఆ అప్రత్యక్షశక్తి తేజస్సు రూపంలో మనస్థూల నేత్రాలముందు వస్తున్నందున, అతడు సూర్యుడు, కాబట్టి స్థూలార్థంలో ఈ సూర్యుడనే పేరుగల గ్రహానికి సవిత అనిపేరు పెట్టి పిలుస్తున్నాం. కాని ఈ మెరుస్తున్న అగ్నిగోళమే సూర్యుడే సంపూర్ణంగానని పొరపాటు పడకండి.

ఆధ్యాత్మిక పరిభాషలో సవిత అంటే తేజస్వి ప్రకాశవంతుడు, ఉత్పన్నం చేసేవాడు. పరమాత్మశక్తులనంతం, రూపాలనంతం. అందులో తేజస్వీ శక్తిని సవిత అంటారు.

పరమాత్మయొక్క ఏ శక్తితో మనకు ప్రయోజనం కలుగుతున్నదో, ఏది మనను తనవైపు ఆకర్షించుకుంటున్నదో దాని ధ్యానం, స్మరణం, జపం, మనం చేయాలి. పూజా, ఉత్పాదనల ద్వారా ఆ శక్తిని మనం అభిముఖం చేసుకుంటున్నాం. రేడియో

సూదిని ఏ నంబరు మీదికి తిప్పుతామో, ఆనంబరు మీటరు గల స్టేషనుతో మనకు సంబంధం కలుగుతుంది. అక్కడి నుండి వచ్చే శబ్దాలను, పాటలను మనం వినగలుగుతున్నాం, ఈ సైన్సును దృష్టిలో ఉంచుకుని ఉపాసనకు కొన్ని నియమాలను మనం రూపొందించుకుని, ఈశ్వరుని అనంత శక్తులలో దేనివలన లాభం కలుగుతుందో దాన్ని ధ్యానం చేస్తున్నాం.

గాయత్రిలో సవితను ధ్యానం చేస్తున్నాం. సవిత తేజస్వి కాబట్టి సాధకుడు దాని నుండి తేజస్సును ఆశిస్తాడు. ఆత్మికతేజస్సు, బౌద్ధిక తేజస్సు, ఆర్థిక తేజస్సే, శారీరక తేజస్సు, అన్ని తేజస్సులతో సంపన్నమైన మానవ జీవితం సర్వాంగ పూర్ణమైన తేజస్సుతో నిండుతుంది. ఈశ్వరుని తేజోశక్తిని ధారణచేసి మనజీవితం యొక్క అన్ని క్షేత్రాలలోనూ ఉజ్వలంగా వెలిగే నక్షత్రాల మాదిరి మెరుస్తాం. అందువల్ల ఈశ్వరుని సవితానామం గాయత్రిలో స్మరించబడింది.

సవితా శబ్ద పరిభాషకు ఈ క్రింది ప్రమాణం చూడండి.

సవితావై ప్రసవనామీశే – కృష్ణయజుర్వేదం.

నిశ్చయంగా సమస్త సృష్టియొక్క ఈశ్వరుడు సవిత,

సవితా సర్వభూతానాం సర్వభావశ్చ చోద్యతే

– వృ. యో. యా. అ. 9/55

సవిత ప్రాణులనుత్పత్తి చేయువాడు సర్వభావముల ఉత్పాదకుడు. ఉత్పన్నము చేయుటవలన, ప్రేరకుడై నందున సవిత యని పిలుస్తారు.

హిరణ్మయేన పాత్రేణ సత్యస్యాపి హితం ముఖం
యో సావిత్యేవ పురుషః సో □సావహం – మైత్ర్యుప. 6/35

తేజోమయమైన మండలముద్వారా సత్యస్వరూపులైన పరమాత్మయొక్క ముఖము మూతపడి యున్నది. ఆ దాగియున్న సూర్యమండలమును నేనే.

ఆదిత్యమండలే ధ్యాయేత్పరమాత్మనం అయమ్ – శౌనకః

సూర్యమండలంలో అవినాశిగానున్న పరమాత్మను ధ్యానించు.

సూర్యాద్భవంతి భూతాని సూర్యేణ పాలితానితు
సూర్యేలయం ప్రాప్నువంతి యః సూర్యః సోహమేవచ – సూర్యోప

సూర్యునివలన సమస్తసృష్టి ఉత్పన్నమైనది. సూర్యుడే పాలన చేస్తున్నాడు. సూర్యునియందే లయమవుతున్నది. ఆ సూర్య స్వరూపుడను నేనే.

తదక్షరం తత్సవితుర్వరేణ్యం – శ్వేతాశ్వతరం – 4/18

సూర్యదేవుని వర్ణనీయతేజస్సు అవినాశి.

నత్వా సూర్యపరంధామ, ఋగ్యజుస్సామ రూపిణమ్
ప్రజ్ఞానాయాఖిలేశాయ, సప్తాశ్వాయ త్రిమూర్తయే
నమోవ్యాహృతిరూపాయ, త్వమోంకార సద్వైవహి
త్వామృతే పరమాత్మానం, నతత్పశ్యామి దేవతమ్
– సూర్యపు. అ. 1/13, 33, 34, 37

ఋగ్యజుస్సామవేద స్వరూపి, పరమతేజస్వి, సప్తాశ్వములతో గూడిన రథముపై సంచరించే బ్రహ్మ, విష్ణు, శివ స్వరూపుడవు, నిన్ను మించిన దేవత ఎవరూలేరు.

చంద్రమా సవితాప్రాణ ఏవసవితా విద్యుదేవ సవితా
– గోపథ బ్రా.పూ.భా. 6/7/9

చంద్రుడు సూర్యుదేవుడే. ప్రాణముగూడా సూర్యుడే. విద్యుత్తుగూడా సూర్యుడే.

ఏషహి ఖల్వాత్మా సవితా – మైత్ర్యుప. 6/8

నిస్సంశయంగా సూర్యుదేవుడే సమస్త ప్రాణులకూ ఆత్మ.

సవితురితి సృష్టి స్థితి లయ లక్షణకస్య సర్వం
ప్రపంచస్యసమస్త ద్వైత విభ్రమస్యయాధిష్ఠానం లక్ష్యతే
– శంకర భాష్యం ఉప్వటవి

ప్రపంచమయజగత్తు యొక్క ఉత్పత్తి పాలన, వినాశహేతువు, సమస్త ద్వైత విభ్రమముయొక్క స్థానభూతుడు సవిత.

యతోవ ఇమాని భూతాని జాయంతే, యేన జాతాని జీవంతి,
యత్ప్రభి సంవిశంతి తద్విజ్ఞాత్వా తద్బ్రహ్మేతి – "తైత్తిరీయభూ.చ.అ."

ఎవనివలన ప్రాణులుత్పన్నమవుతున్నాయో, ఎవనివలన పాలింప బడుతున్నాయో, ఎవనియందు ప్రవేశిస్తున్నాయో, అతడు బ్రహ్మము. కావున అతడిని నీవు చేరుకో!

సంరక్షితాచ భూతానాం సవితాచతతః సవితాస్మృతాః – వృ. యో. యాజ్ఞ 1/91
సమస్త ప్రాణులను రక్షించటంవల్ల సవితయనిపేరు వచ్చింది.

సూతే సకల శ్రేయాంసి ధాతృనాం ఇతి సవితా – సాంధ్యభాష్యం.

ధ్యానము చేయువానికి సమస్తకల్యాణ కర్తపేరు సవిత.

య ఏషో న్తరాదిత్యే హిరణ్యమయః పురుషోదృశ్యతే
హిరణ్యశ్మశ్రుర్హిరణ్యకేశ ఆప్రణకాత్సర్వ ఏవసువర్ణః – ఛాందోగ్య 1/16

సూర్యమండలంలో బంగారు గడ్డము, మీసము, జుట్టు కలిగిన తేజోమయ పురుషుని చూస్తున్నాము. అతడి నఖ, శిఖ పర్యంతము తేజోమయమే.

దేవా యం భగవాన్ భానురంతర్యామీ సనాతనః – సూర్యపురాణం అ.1/11

సూర్యభగవానుడు అంతర్యామి, సనాతనుడు.

నమస్సవిత్రే జగదేక చక్షుషే
జగత్ప్రసూతి స్థితి నాశ హేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే
విరించి నారాయణ శంకరాత్మనే – భవిష్యపురాణం.

ప్రపంచమునకు ఏకనేత్రము, జగత్తుయొక్క ఉత్పత్తి, పాలన, సంహారములకు కారణము, వేదత్రయీమయుడు, త్రిగుణాత్మకుడు, బ్రహ్మ, విష్ణు, శంకర స్వరూపుడునునైన ఆదిత్య దేవునికి నమస్కారము.

సూతే సకలజన దుఃఖ నివృత్తి హేతుంవృష్టిం జనయతి సవితా
– (సాంధ్య భాష్యం)

సమస్త ప్రాణులయొక్క దుఃఖమును నశింపజేయువాడు, వర్షములు కురిపించువాడు సవిత.

ఆదిత్యాజ్జాయతే వృష్టి వృష్టే రన్నం తతః ప్రజాః

ఆదిత్యునివలన వర్షము, వర్షము వలన అన్నము, అన్నము వలన సంతానము ఉత్పన్నమవుతాయి.

యాభిరాదిత్య స్తపతి రశ్మిభిస్తాభిః పర్జన్యోభవతి

సూర్యుడే కిరణములతో తపింపజేస్తాడో, ఆ కిరణాలతోనే వర్షం కురిపిస్తాడు.

యన్మండలం జ్ఞాన ఘనం త్వగమ్యమ్
త్రైలోక్యపూజ్యం త్రిగుణాత్మరూపమ్
సమస్త తేజోమయ దివ్యరూపమ్
పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్

జ్ఞాన, ఘనం, ఆగమ్యం, త్రిలోకాలలో పూజనీయం, త్రిగుణాత్మకం, తేజోమయం, దివ్యరూపం గలదియైన సూర్యమండలము యొక్క వర్ణనీయతేజం మనల్ని పవిత్రుల్ని చేయుగాక!

వహ్నిర్నారాయణః సాక్షాన్నారాయణం ! నమోస్తుతే - నారాయణ హృదయే

అగ్నిసాక్షాత్తూ నారాయణుడు. అందువల్ల అగ్ని స్వరూపుడైన నారాయణునకు నమస్కారము.

అగ్న్యాది రూపీ విష్ణుర్హి వేదాదౌబ్రహ్మ గీయతే
తత్పదం పరమం విష్ణోర్దేవస్య సవితుః స్మృతమ్

- అగ్ని పురాణం అ. 216/9

అగ్ని స్వరూపుడైన విష్ణువు వేదముల ప్రారంభంలోనే బ్రహ్మస్వరూపంగా స్తుతింపబడినాడు. ఆతడే విష్ణుదేవుడుగా సవితగా, పరమ పదంగా వర్ణింపబడినాడు.

హృదయాకాశేతు యోజీవః సాధకై రూపగీయతే
స ఏవాదిత్య రూపేణ వహ్నిర్నభసి రాజతే ॥ వ్యాస ॥

సాధకులచేత హృదయంలో వర్తించే జీవుని (దేవుని) ధ్యానం చేయబడుతున్నది. ఆతడే సూర్య స్వరూపంతో వెలుపల ప్రకాశిస్తూ దర్శనమిస్తున్నాడు.

సవితుస్తు పదం వితనోతిధ్రువం
మనుజోబలవాన్ సవితేవ భవేత్
విషయా అనుభూతి పరిస్థితయస్తు
సదాత్మన ఏవ గణేదితిసః ॥ గాయత్రీగీత ॥

సవితుః అనే శబ్దం మనిషిని సూర్యునితో సమానంగా బలవంతుడు కావాలని ప్రేరేపిస్తున్నది. అన్ని విషయములు, అనుభూతులు తన ఆత్మతోనే సంబంధం కలిగి ఉంటాయి. ఆ విధంగా ఆలోచించాలి.

4. వరేణ్య శబ్దంలో దివ్యరహస్యం

శ్రేష్ఠతను వరించమని, గ్రహించే యోగ్యతను, ధారణచేసే యోగ్యతను వరించమని వరేణ్య శబ్దం పేర్కొంటున్నది. ఈశ్వరీయ సత్తాలో అన్ని తత్వాలూ ఉన్నాయి. అందులో కొన్ని మనుష్యునికి ఉపయోగకరమైనవీ, కొన్ని ఉపయోగించనివీ గూడా ఉన్నాయి. వీటిలో వరింపదగినవీ, శ్రేష్ఠమైనవీ, గ్రహణయోగ్యమైనవీ నైన తత్వాలను గాయత్రిద్వారా గ్రహించాలి.

ధర్మం, కర్తవ్యం, అధ్యాత్మ, సత్, చిత్, ఆనందం, సత్యం, శివం, సుందరం, వంకకు ఏతత్వాలైతే ముందుకు నడుపుతాయో అవి "వరేణ్యములు" శ్రేష్ఠతను తనలో ధారణ చేయటంవల్ల శ్రేష్ఠత దిశలో అభిముఖం కావటంవల్ల, మనకు ఈశ్వరుడు ప్రసాదించిన శ్రేష్ఠత మేలుకుంటుంది. ఈ ప్రపంచంలోగల నానా విధములైన పదార్థాలలో నుండి కేవలం శ్రేష్ఠతను మాత్రమే మనం ఎంపిక చేసుకోవాలి. ఈగలు మురికి, దుర్గంధ పదార్థాల మీదనే వాలుతుంటాయి. అవి వాటి కిష్టం. ఆమురికిని, దుర్గంధాన్ని ఆస్వాదిస్తూనే అవి ఆనందిస్తాయి. కాని అదే , ఒక తేనెటీగ గనుక పూలతోటలోకి ప్రవేశిస్తే, అది మురికి వంక కన్నెత్తి గూడా చూడదు. మనోహరమైన పుష్పాలమీద వ్రాలి మకరందాన్ని గ్రోలి సంతోషిస్తుంది. కోయిల ఆపూలతోటను చూచి ముగ్ధమై పోతుంది. దాని హృదయ స్రోతం నుండి కవితాశ్రోతం వెలువడుతుంది. మరొకవంక గబ్బిలం ప్రవేశించి, ఆతోటలోని ఉత్తమములైన ఫల, పుష్పాదులను చిందర వందరచేసి క్రింద పడవేస్తుంది. తోటనంతటినీ కురూపిగా చేస్తుంది. ఇదంతా వాటి రుచి విచిత్రం. ఈ నాలుగు ప్రాణులూ, ఈగ, తేనెటీగ, కోకిల, గబ్బిలం, తమ, తమ భావాలకు అనుగుణంగా క్రియను ప్రకటిస్తాయి. దేనిలోపల ఏదుందో అది క్రియలో ప్రకటిత మవుతుంది. తోట ఒక్కటే. కాని ఈ నాలుగూ తమ తమ పద్ధతిలో ప్రవర్తిస్తాయి.

మనం వరేణ్యం అని పలుకుతున్నప్పుడు శ్రేష్ఠత నన్వేషిస్తున్నాం. సత్యం వంక అభిముఖులమైతే ప్రపంచంలో వివిధ క్షేత్రాల నుండి మనం ఆకోరిన పదార్థాలను పొందుతాం. హంసముందు పాలు, నీరు కలిపి ఉంచితే, అది కేవలం పాలను మాత్రమే స్వీకరిస్తుంది. నీటిని వదలివేస్తుంది. ఈ విధంగా ఎప్పుడైతే మన దృష్టికోణం వరేణ్యమయమవుతుందో, అప్పుడు హంస దృష్టి లభిస్తుంది. దానివల్ల, సర్వత్రా ఉత్తమమైన వస్తువులే కనిపిస్తాయి. అన్నిటి ఉపయోగం లభిస్తుంది. అన్నిటియొక్క ఒక శ్రేష్ఠమైన ఉద్దేశ్యం కనిపిస్తుంది. అన్నిటిలోనూ ఒకశ్రేష్ఠత విరాజిల్లుతున్నదనీ, పరమాత్మ యొక్క శ్రేష్ఠసత్తా నలువైపుల వెల్లివిరిసి ఉన్నదనీ అప్పుడు తెలుస్తుంది.

వేటిని మనం చెడు వస్తువులనుకుంటామో ఏమాటలను మనం అస్థిరంగా భావిస్తామో, వాటిలో మన మెలకువ యొక్క, చేతనయొక్క వివేకబుద్ధి యొక్క జాగృతిని కలుగజేసే శక్తి లభిస్తుంది. దానివల్ల అనుభవం పెరుగుతుంది, జ్ఞానం లభిస్తుంది. ప్రపంచంలో చెడు అనేది లేకపోతే, మంచియొక్క, శ్రేష్ఠతయొక్క అనుభవం పొందే అవకాశం లభించక ప్రజలలో నిష్క్రియత, జడత్వం పెరిగిపోతుంది. ఈ విధంగా

ఎప్పుడైతే మనంలోతుగా ఆలోచిస్తామో, అప్పుడు మనకు చెడుయొక్క గర్భంలోగూడా శ్రేష్ఠత కనిపిస్తుంది. దానివల్ల మనలో మంచితనం వికశించటానికి, చెడుతో సంఘర్షణకు అవకాశం లభిస్తుంది. ఈ విధంగా ఆ చెడుగూడా మనలో శ్రేష్ఠతను పెంపొందించటానికి హేతువవుతుంది.

ఈశ్వరుని, వరేణ్య సత్తా, గాయత్రిలో అభిమంత్రితం చేయబడింది. దానివలన సాధకుని దృష్టికోణం శ్రేష్ఠమై, తన శ్రేష్ఠతను నలువైపుల కనిపింపజేసి, ప్రతియొక్క పరిస్థితి యందున స్వర్గసమమైన అనుభవం కలగాలి.

వరేణ్యానికి అర్థం ఈ క్రింది ప్రమాణాలలో కనిపిస్తుంది.

వృణోతేర్వరణార్థత్వా జ్జాగ్రత్స్వప్నాది వర్జితమ్
నిత్యశుద్ధ బుద్ధమేకం సత్యంతం ధీమహీశ్వరమ్

– అగ్ని పురాణం – 216/6

వృణోతే, అంటే వరణార్థం కావటంవల్ల స్వప్నాది రహిత నిత్యశుద్ధ,బుద్ధ, ఏక సత్యరూపమైన ఆ ఈశ్వరుని నేను ధ్యానిస్తున్నాను.

వరేణ్యం వరణీయశ్చ సంసార భయ భీరుభిః
ఆదిత్యాంతర్గతం యచ్చ భర్గాఖ్యం వాముముక్షుభిః ॥

సంసార భయంతో భయభీతులై మోక్షాన్ని కోరుకునే వారికి సూర్యమండలంలో వెలుగొందెడి భర్గమనేపేరుగల తేజస్సు ఏదైతే ఉన్నదో అది ప్రార్థనీయము.

వరణీయం ప్రార్థనీయమ్ జన్మమృత్యు దుఃఖాదీనామ్
నాశాయ ధ్యానేనోపా సనీయమ్ ॥

– సాయణ భాష్యం – భరద్వాజ రావణ, మహీధర

వరణీయము, అంటే ప్రార్థన చేయదగినది జన్మ, మరణాది దుఃఖముల వినాశము కొరకు ధ్యానం ద్వారా ఉపాసింపదగినది.

(ఏన్య) ప్రధానే ప్రార్థనీయే చ యవద్వరం వర్తంతు
అర్హమ్ అతిశ్రేష్ఠం తద్వరేణ్యమ్ – (వాచస్పత్యే)

వృణ్ ధాతువుతో ఏత్య ప్రత్యయం ప్రార్థన అర్థంలో ఉపయోగింపబడుతుంది. ఆ విధంగా వరేణ్యం అంటే అర్థం వరింపదగినది, అతిశ్రేష్ఠమైనది అని.

వరేణ్యం ఆశ్రయణీయమ్ - (విద్యారణ్య)

వరేణ్యం అంటే అర్థం ఆశ్రయింపయోగ్యమైనది అని.

వరణీయమభేద్యమిత్యర్థః - (వి.స.భా)

వరణీయము అంటే అభేద జ్ఞానముతో తెలిసికొనదగినది.

సర్వం వరణీయమ్ నిరతిశయానందమ్ - శంకరభాష్యం.

దేనికంటే సమస్త రూపములు నిమ్నములో, అటువంటి పరమానంద స్వరూపము ప్రాణులందరికీ ప్రార్థింపదగినది.

వరేణ్యం సర్వతేజోభ్యః శ్రేష్ఠం వై పరమం పదమ్
స్వర్గాప వర్గ కామైర్వా వరణీయం సదైవహి -అగ్ని పురాణం - అ.216/5

సమస్త తేజస్సుల యందును శ్రేష్ఠము, వర్ణన చేయుటకు యోగ్యము, పరమపదమును, స్వర్గమును, మోక్షమును కోరుకొను వారికి ఎల్లప్పుడూ ప్రార్థింపదగినది.

వరేణ్యం సేవ్యం - ఖండరాజదీ సం.భా.

వరేణ్యం అంటే సేవింప యోగ్యమైనది.

వరేణ్యం చైతద్వై ప్రకటయతి శ్రేష్ఠత్వ మనిశమ్
సదా పశ్యే చ్ఛ్రేష్ఠం సరల మనసా కర్మచ భజేత్
తదిత్థం శ్రేష్ఠత్వం వ్రజతి మనుజః శోభితగుణైః - గాయత్రీ గీత.7

వరేణ్యమనే శబ్దం ప్రతియొక్కనికి నిత్యము శ్రేష్ఠత వంకకు ముందుకు సాగమని నిర్దేశిస్తుంది. శ్రేష్టంగా చూడటం, శ్రేష్ఠంగా ఆలోచించటం, శ్రేష్ఠంగా ప్రవర్తించటం శ్రేష్ట కర్మలనాచరించటం, ఈ విధంగాచేస్తే మనుష్యునికి శ్రేష్ఠత లభిస్తుంది.

5. భర్గ శబ్దంలోని మర్మం

చెడును, అజ్ఞానాంధకారాన్ని నాశనంచేసే పరమాత్మయొక్క శక్తి "భర్గ" అని పిలువబడుతుంది. వరేణ్యత ఎంత అవసరమో భర్గము గూడా అంతే అనివార్యం. మనం శ్రేష్ఠత్వాని చూడవలసిందే, కాని చెడువంకగూడా చూడకుండా కన్నులు మూసుకుని కూర్చోగూడదు. ఎందుకంటే, మంచికంటె చెడుయొక్క ఆకర్షణ ఆడంబరంగా మెరుస్తూ ఉంటుంది. అందువల్ల చెడుచాలా వేగంగా, దృఢంగా, బలపూర్వకంగా

దాడి చేస్తుంది. అందువల్ల బలహీనుడైనాడువాడు చాలా సులభంగా చెడుయొక్క ప్రలోభంలో చిక్కుకుపోయి, దాసుడైపోతాడు.

సత్, అసత్ అనేవి రెండు ప్రధానమైన తత్వాలు. ఒకవంక దైవీశక్తులు, రెండవవైపు ఆసురీశక్తులు ప్రపంచంలో పనిచేస్తుంటాయి. ఈ దేవాసుర సంగ్రామం నిరంతరాయంగా జరుగుతూనే ఉంటుంది. ఇందులో దేవ పక్షాన్ని సమర్థించటానికి, దాని సంరక్షణ కొరకు, అసురపక్షాన్ని ఎదుర్కొనవలసిన అవసరం ఎంతగానో ఉన్నది. అంతేగాదు వాటిని నశింపజేయాలి. సావధానంగా ఉండాలి. పొలంచుట్టూ జాగ్రత్తలు తీసుకుని పశువులనుండి, పక్షుల నుండి పంటను రక్షించుకోవాలి. లేకపోతే పంట అంతా పశు, పక్షుల పాలవుతుంది. ఆసురీశక్తులను ఎదుర్కొని, వాటినుండి రక్షించుకోటానికి ఎంతో అప్రమత్తంగా, తత్పరతతో కృషిచేయాలి. లేకపోతే మెల్లమెల్లగా దైవీశక్తులనే కబ్జాచేస్తాయి. చెడు స్వల్పంగానే ఉన్నదిగదా అని పరిగణించి దాన్ని ఉపేక్షచేస్తే, క్షయరోగం మాదిరిగా, అదృశ్యంగా, నిదానంగా తనపట్టును పెంచుకుంటుంది. ఏదో ఒకరోజున సంపూర్ణంగా ఆధిపత్యాన్ని పొందుతుంది.

అందువల్ల అసత్తును, ఆసురీశక్తులను అనవరతంగా ఒక కంట గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని త్రుంచి వేస్తుండాలి. శరీరం మీద నిత్యం మురికి చేరుకుంటూ ఉంటుంది. ప్రతినిత్యం దాన్ని శుభ్రంచేస్తూ ఉండకపోతే, పేరుకుంటున్న దోషాలను, దుర్గుణాలను చక్కగా గమనించి వదిలించుకోకపోతే, మనశ్రేష్ఠత మీద దాడిచేయటానికి ప్రయత్నం చేస్తాయి.

ఇతరమైన, ముఖ్యమైన పనుల మాదిరిగానే, మనంచేసే దురిత, దుర్మార్గాలను నశింపజేసుకుంటూ ఉండాలి. మననాలుగు ప్రక్కలా వ్యాపించి ఉన్న దుష్ప్రవృత్తులతో పోరాటం సాగించాలి. గీతలో అర్జునునికి నిరంతరం యుద్ధం చేస్తుండాలని ఉపదేశం యివ్వబడింది. ఈ నిరంతర యుద్ధం నిమ్నవృత్తులతో, (నీచ ప్రవృత్తులతో) జరుగుతుండాలి. చెడును నిరోధించటం గూడా మంచి చేయటంతో సమానమే, అనే ఆర్యసిద్ధాంతం మనలను పుణ్యం సంపాదించినట్లే పాపాన్ని నశింపజేయమని ప్రోత్సహిస్తున్నది.

గాయత్రిలో ఆ ఈశ్వరుని తేజస్వీగానూ, శ్రేష్ఠమైన ఆయన అంశను మనలో ధారణ చేసుకోవటంతోపాటు, మనలో భర్గునిధారణ చేసుకుని చెడుమీద, పాపాలమీద, దౌర్బల్యంమీద, దుష్ప్రవృత్తులమీద కన్నువేసి ఉంచి, వాటిని నశింపజేయటానికి

సదాధర్మయుద్ధం చేస్తూ ఉండాలని ఆదేశం గాయత్రిలో దాగి ఉన్నది. ఈ భావనను ప్రకటిస్తాయి, భర్గ శబ్దాన్ని గురించి రచింపబడిన ఈ క్రింది శ్లోకాలు.

సవితాస్వాత్మ భూతస్తు వరేణ్యః సర్వజంతుభిః
భజనీయద్విజాభర్గః తేజశ్చైతన్య లక్షణం – స్కందపురాణ సూతసంహితయో

హే ద్విజులారా! సవితాదేవుడు ఆత్మ స్వరూపుడు అలాగే సర్వజంతువుల చేతను ప్రార్థింపబడే చైతన్య స్వరూప తేజస్సు మీద్వారా భజింపదగినది.

భ్రస్జ్షఘజ్ ఆదిత్యాంతర్గతే ఐశ్వర్యం తేజసి – సాయణ భాష్యం.

భజ ధాతువువల్ల పఙ్ ప్రత్యయం, సూర్యమండలంలో అంతర్గతంగా ప్రకాశించే ఈశ్వరీయ తేజస్సులో ఉన్నదని భావించాలి.

భాభిర్గతి రస్యహీత భర్గః భర్జయతీతి వైషభర్గః॥ – మైత్రాయిణ్యుపనిషత్తు – 6/7

'భా' ధాతువు గతి అర్థంతో ఉన్నది, అందువల్ల ఏ కిరణములద్వారా గతి అంటే ప్రవేశం ఇత్యాది గలవో, అది భర్గము. లేదా ఏది ప్రపంచాన్ని నాశనం చేస్తున్నదో, అది భర్గము.

భ్రాజతే చ యధాభర్గః పూర్ణ రూపాచ్చపురుషః
సర్వాత్మా సర్వభావస్తు ఆత్మాతేన నిగృద్యతే ॥వ్యాస॥

ప్రకాశ స్వరూపుడు కావటంవల్ల భర్గుడనిపేరు, పరిపూర్ణుడు కావటంవల్ల పురుషుడు, స్వరూపంవల్ల ఆత్మ అని పిలుస్తారు.

హృత్వ్యోమ్ని తపతే హ్యైష బాహే సూర్యస్య చాంతరే
అగ్నౌహ్యా ధూమకే హ్యైష జ్యోతిశ్చిత్ర తరంగవత్ ॥ అంగిరస ॥

ఈ భర్గుడు హృదయాకాశమందు, బయట సూర్యమండలంలోనూ ప్రకాశిస్తున్నాడు. ఈతడనేక ప్రకారముల తరంగముల వంటి ధూమరహితమైన అగ్నిలో కనిపిస్తాడు.

కాలాగ్ని రూప మాస్థాయ సప్తార్చిః సప్తరశ్మిభిః
భ్రాజతే స్వేన రూపేణ తస్మాద్భర్గ ఇతి స్మృతః ॥ ఔశనస ॥

కాలాగ్ని రూపంలో కనిపిస్తూ, సప్త స్ఫులింగములు గల అగ్నిరూపుడవుతాడు. సప్తకిరణముల ద్వారా తన రూపముతో ప్రకాశించటంవల్ల భర్గుడని పిలువబడుతున్నాడు.

సర్వస్యైవోపరిష్టస్య పూరణాత్పురుషః స్మృతః
భవభీత్యంధకారేభ్యః శంకరోతి తతః శివః ॥ – బార్హస్పత్య

ఈ భర్గుడే సర్వశ్రేష్ఠుడు, పరిపూర్ణుడు కావటంవల్ల పురుషుడని పిలువబడుతున్నాడు. ఈ భర్గుడు ప్రపంచంలో భయభీతులైన వారికి శుభం చేకూరుస్తాడు. కావున శివస్వరూపుడని పిలువబడతాడు.

వీర్యోవైభర్గః – శతపథబ్రా ॥ 5 –45 –1 ॥

నిస్సంశయముగా బలము భర్గస్వరూపము.

పాపానాం తాపకం తేజోమండలమ్ – సాయణభాష్యం.

పాపములను నశింపజేయునది సూర్యమండల తేజస్సు.

భంజో ఆమర్దనే భ్రజో భర్జన ఇత్యేత యోర్ధాత్వాభర్గః
భజతాం పాపం భంజనహేతు భీత మిత్యర్థః
భ్రజ్జు దీప్తావిత్యస్య ధాతోర్వాభర్గః తేజః ఇత్యర్థః – భారద్వాజ

భంజ ధాతువు ఆమర్దనము, అంటే నాశనమని అర్థము. భృజధాతువు భర్జన – భృజనే అంటే నాశనం చేయటం. ఈవిధంగా ఈ రెండు ధాతువులతో నిమిత్తం భర్గమును భజించేవారి పాపములను నశింపజేయునది. భ్రజధాతువుతో నిమిత్తం భర్తుని దీప్తమని అర్థము.

ఆదిత్యా దోష భర్జనాత్మక జ్ఞానైకా విషయత్వమ్ – శంకరమహీధర
అవిద్యవల్ల కలిగిన దోషములను నశింపజేసేది, ఏకమాత్ర కేవల జ్ఞానస్వరూపము.

భంజంతిపాపాని సంసార జన్మమరణాతి దుఃఖమూలాని

యేన అసౌభర్గః – సాయణ భాష్యం.

ప్రపంచంలో మృత్యువు మొదలైన దుఃఖములకు మూలమైన పాపములను నశింపజేయునది భర్గము.

భర్గో విద్యా తత్కార్య యోర్భర్జనాద్భర్గః
స్వయంజ్యోతిః పరబ్రహ్మాత్మకం తేజః – సాయణ – విద్యారణ్య
అవిద్యను దాని కార్యములను నశింపజేసేది భర్గము. అది స్వయంజ్యోతి పరబ్రహ్మ తేజస్సు.

భర్గస్తేజః : ప్రకాశః ప్రకాశోఽజ్ఞానమ్ యన్నిరుపద్రవం
నిష్పాపం నిర్గుణం శుద్ధం సకలదోష రహితం పక్వం
పరమార్థ విజ్ఞాన స్వరూపం తద్భర్గః – నిరుక్తే తారానాథ

భర్గః= తేజస్సు, ప్రకాశవంతము, ఉపద్రవ రహితమైనది, పాపరహితమైనది, నిర్గుణము, శుద్ధము సకలదోష రహితము, పరిపక్వము, పరమార్థము, జ్ఞాన స్వరూపమునైనది భర్గము.

ప్రకాశ ప్రదానేన జగతోబాహ్యాభ్యంతర తమో
భంజనః స్యాద్భర్గః – వరదరాజ

ఏప్రకాశంతో జగత్తు యొక్క బాహ్య, ఆంతరిక అంధకారమును నశింప జేస్తుందో, అది భర్గము.

భ్రస్జపాకే భవేద్ధాతుర్యస్మాత్పాపా చయతే హ్యసౌ
భ్రాజతే దీప్యతే యస్మాజ్జగదంతే హరత్యపి – వృ.యో.యజ్ఞ 9–52, 53

వచనముయొక్క అర్థములో భ్రస్జధాతువువల్ల భర్గం తయారవుతుంది. ఏది పచనం చేస్తుందో, ఏది జగత్తును ప్రకాశితం చేస్తున్నదో, అంతంలో లయమవుతుందో అది భర్గము ప్రకాశరూపం యత్ర్పకాశేన సర్వప్రకాశః ప్రకాశతే.

ప్రకాశరూపమై, దేని ప్రకాశంతో సమస్త ప్రకాశములను ప్రకాశితం చేస్తున్నదో, అది భర్గము.

నతత్ర సూర్యోభాతిన చంద్రతారకః
నేమా విద్యుతోభాంతకు తోయమగ్నిః
తమేవ భాంత మనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి – కఠోపనిషత్తు – 2/2–15, శ్వేతాశ్వతర

అక్కడ సూర్యుడు ప్రకాశించడు, చంద్రుడు, తారాగణం, ప్రకాశించరు, విద్యుత్తు ప్రకాశించదు, ఇక అగ్ని ఏవిధంగా ప్రకాశిస్తుంది? ఎప్పుడైతే అది ప్రకాశిస్తుందో అప్పుడు దాని ప్రకాశంతో ఈ సమస్తమైనవీ ప్రకాశిస్తాయి. అటువంటిది ఆ భర్గము.

మండలం పురుషోరశ్మయ ఇతి త్రయంభర్గ పద వాచ్యమ్
– శుక్లయజుర్వేదం – వాజసనేయ సంహిత

సూర్యమండలము, పురుషుడు (ఈశ్వరుడు), కిరణములు, ఈ మూడు భర్గమునకు పేర్లు.

గాయత్ర్యేవ భర్గః తేజోవైగాయత్రీ - గోపథబ్రా - రా. 5/15

గాయత్రియే భర్గము, భర్గమే (తేజస్సే) గాయత్రి

ఏతద్బ్రహ్మై తదమృతమేతద్భర్గః - మైత్రాయణ్యుప - 6/35

ఇదే బ్రహ్మ, ఇదే అమృతం, ఇదే భర్గము.

తజ్జ్యోతిః పరమం బ్రహ్మ భర్గస్తేజో యతః స్మృతమ్ -

ఆజ్యోతి పరమబ్రహ్మము, దీని కారణం భర్గము తేజోస్వరూపం.

భర్గః - అద్వయానంద లక్షణం సర్వజగదుపాదానం పరిపూర్ణ
జ్యోతిరూపం, బింబస్థానీయం, బ్రహ్మావాక్యార్థతయాపర్యావసన్న
ఏతాహబ్రాహ్మం తద్రూపత్వేనేతి శేషః - నిర్ణయ కల్పవల్లి

ద్వైత రహితము, ఆనంద స్వరూపము, సమస్త జగత్తునకు ఆధారము, జ్యోతి స్వరూపము, మండల స్థానావర్తి, బ్రహ్మ వాక్యములతో సంపన్నము, బ్రహ్మ స్వరూపము భర్గము.

ఈశ్వర పురుషాఖ్యంతు సత్యధర్మాణ మవ్యయమ్
భర్గాఖ్యం విష్ణు సంజ్ఞంతు యంజ్ఞాత్వామృతమశ్నుతే - వ్యాస

ఈశ్వరుడు, పురుషుడు, సత్యధర్మవంతుడు, అవినాశి, భర్గము విష్ణు తేజస్సు దీనిని తెలిసినవాడు మోక్షాన్ని పొందుతాడు.

తేజోవై బ్రహ్మ వర్చసం గాయత్రీ తేజస్వీ బ్రహ్మవర్చసీ భవతి.

నిశ్చయంగా భర్గము బ్రహ్మతేజస్సు. ఆ విధంగా గాయత్రి తేజస్వరూపం.

శివంకేచిత్పఠంతిస్మ శక్తిరూపం పఠంతివై
కేచిత్సూర్య కేచిదగ్నిం వేతగా అగ్నిహోత్రిణాః - భార్గవ

భర్గము నొకప్పుడు శివుడంటారు. కొందరు శక్తివంతుడంటారు.

కొందరు వైదికులు అగ్నిహోత్రీయ అగ్ని అంటారు.

భాదీప్తావితి రూపం హిభ్రష్ణ పాలే ర్థే స్మృతమ్
ఔషధ్యాదికం పచతి భ్రాజదీప్తౌ తథాభవేత్ -
భర్గః స్యాద్భ్రాజత ఇతి బహుళం వంద ఈరితమ్ - అగ్నిపురాణం.

దీప్త్యర్థంలో గూడా ధాతువుతో నిమిత్తం భర్గమునకు అర్థం తేజరూపము. భ్రస్జధాతువు పాకార్థంలో నిమిత్తం యొక్క అర్థం. అది ఔషధ్యాదులను పక్వం చేస్తుంది. ప్రకాశ స్వరూపమైన భర్గమునకు వేదంలో అనేకార్థాలున్నాయి.

భర్గముయొక్క ఉత్పత్తి -

భ్రస్జపాకే, అసున (భ్రస్జోరోప్రథయోరన్యతరస్యామ్
మితి రోపధయోర్లోపః రమాగమః న్యజ్క్వాదిత్వామేత్వమ్ – గృహ్యాపరిశిష్టం

పాకార్థంలో భ్రస్జధాతువుతో అస్యు ప్రత్యయమై ఈ సూత్రంతో ఉపధయొక్క లోపం, రమాగమమై కుత్వమవుతుంది. దీనివల్ల భర్గము నిరూపితమవుతున్నది.

తేజస్సుయొక్క బలముయొక్క శక్తిని ధారణ చేయటం మనిషికి చాలా అవసరం. ఎందుకంటే బలాన్ని ధరించకపోతే జీవనధారణ జరుగదు. ఉన్నతి కలుగదు. ఘాతక తత్వాలనుండి ఆత్మరక్షణ కలుగదు. బలహీనుల మీద అందరూ దోపిడీ, అన్యాయం, శోషణ చేయాలనిచూస్తారు. కాబట్టి న్యాయరక్షణ కోసం, శక్తివంతుడు, ధర్మాత్ముడు కావటం ఉచితం. కాబట్టి బలహీనులుగూడా బలాన్ని పెంచుకోవాలి. భర్గశబ్ద సందేశం, మన శారీరిక, బౌద్ధిక, ఆర్థిక, చారిత్రిక, సంఘటనాబలం పెంచుకుని దౌర్బల్యం నుండి హాని నుండి రక్షించుకోమని.

భర్గోవ్యాహరతే పదంహి నితరాం లోకః సులోకోభవేత్
పాపేపాప వినాశనే త్వవిరతం, దత్తావధానోవసేత్
దృష్ట్వాదుష్కృతి దుర్విపాక నిచయం తేభ్యోజుగుప్సేద్ధి చ
తన్నాశాయ విధీయతాం చసతతం సంఘర్షమేభిః సహ – గాయత్రీ గీత

భర్గఃయొక్క సందేశం, మనుష్యుడు పాపరహితుడు కావాలి, పాపములనుండి మెలకువగా తప్పించుకోవాలి. పాపముల దుష్పరిణామమును గమనించి, వాటిని అసహ్యించుకుని నిరంతరం వాటిని నాశనం చేయటానికి పోరాడాలని.

6. దేవస్య శబ్దంలోని విలక్షణ రహస్యం

దేవ అంటే దివ్యము, అలౌకికము, అసాధారణము అని అర్థం. మనం చూస్తుంటాం, మామూలుగా ప్రపంచ ప్రజలందరూ తమ స్వార్థ ప్రయోజనాలకోసం, కోరికలు నెరవేర్చుకోటం కోసం, పాటుపడుతుంటారు. పరుల నుండి ఎంతోకొంత దోచుకు తినటం మంచిదని భావిస్తుంటారు. కాని అసాధారణులైనవారు

కొందరుంటారు. వారు తమ శక్తి, సామర్థ్యాలను స్వార్థంకొరకు గాక పరమార్థం కొరకు వినియోగిస్తారు. ఇతరుల సేవలో నిమగ్నులవుతారు. ఎప్పుడూ ఇవ్వటానికే సంసిద్ధులైన వారే దేవతలు.

దేవతలు దివ్యులు. తమభావనలు, ఇచ్ఛలు, ఆకాంక్షలు దివ్యంగా ఉన్నవారు దేవతలు. వారు సగటు మనిషి ఆలోచించినట్లు ఆలోచించరు. మామూలు మనుషుల దృష్టికోణంతో వస్తువులను, సంఘటనలను వారు చూడరు. వారి ఆలోచన, దృష్టికోణం భిన్నంగా ఉంటాయి. వారు దివ్య సిద్ధాంతాలను ముందుంచుకుని, వాటి ఆధారంతో, తమ కర్తవ్యాన్ని నిర్ణయించుకుంటారు. ప్రలోభాలు, ఆకర్షణలు, ఆపదలు, భయాలు వారిని వెంటాడి వేధించినావారి కర్తవ్యపథాన్ని వదలిపెట్టరు. దానికి కారణం, సామాన్య మానవులవలె వారి తృప్తి, ప్రసన్నతలు పదార్థాలకు మాత్రమే పరిమితం కాకపోవటం వారి దృక్పథం వేరు. వారు తమ కర్తవ్యాన్ని కేంద్ర బిందువుగా భావించి అందులోనే తమ శ్రేష్ఠతమమైన సద్భావనలను, ప్రసన్నతలను కేంద్రీకరించి అందులోనే నిమగ్నులై నిజమైన సుఖ, శాంతులను పొందుతారు.

సామాన్య మానవులకంటే వీరు ఉన్నత స్థాయిలో నిలిచి, ఎంతో అసాధారణమైన పరిణామం పొందుతారు. దేవతలు స్వర్గంలో నివశిస్తారని అంటారు. స్వర్గం భూమికంటే పైన ఉన్నది. ఈ అసాధారణ వ్యక్తుల జీవనజ్యోతి లోకం కంటే ఉన్నతంగా ఉన్నందున వీరిని అలౌకిత వ్యక్తులంటారు. అంటే అర్థం, వీరు ఆ ఆలోచనా లోకంలో విహరిస్తారు, స్వార్థ సంకీర్ణతల తుచ్ఛతకంటే ఎంత ఉన్నతమైనది? అది భూమికి, స్వర్గానికి ఉన్నంత తేడా. కాబట్టి దేవలోకం మనుష్యలోకం కంటే ఉన్నతమని భావింపబడుతున్నది. ఈ అభిప్రాయం వాస్తవమే. దేవలోకంలో దేవతలకు అన్నివిధాల ఆనందమే ఆనందం. సామాన్య మానవులు ఎంత ధనం సంపాదించి దాచిపెట్టినా దేవతలకు సహజంగా కలిగే సుఖం ఉండదు. కారణం స్పష్టమే. భౌతిక వస్తువులు నిలకడలేనివి, పరివర్తనా శీలములు. వారి ఆటు, పోట్లతోపాటు, హర్ష, విషాదాల ఆవేశంగూడా హెచ్చు తగ్గులవుతూ ఉంటాయి. కాని దివ్యభావనల ఆనందం ఏకరసవాహిని. వారు విజయాన్నీ పరాజయాన్నీ, కష్ట సుఖాలనూ ఒకే విధంగా చూస్తారు. వారి స్వర్గిక ఆనందం, ప్రసన్నత సామాన్యులు పొందటం అసంభవం.

గాయత్రీమంత్రంలో పరమాత్మ దేవస్వరూపం స్మరింపబడుతుంది. సాధకుడు దివ్యుడు కావాలి. దివ్య తత్వాలతో, దివ్య సిద్ధాంతాలతో, దివ్య విశ్వాసాలతోవాని అంతఃకరణ నిండి, వాని ఆలోచనలు, ఆచరణలో దివ్యత్వం కలిసిమెలసి ఉండాలి.

మరణించిన తరువాత ఏ దివ్యలోకాలకు పోవాలని మనుషులు కల్పనలు చేసుకుంటారో, అవి ఇక్కడనే లభిస్తాయి. దేవశబ్దం దివ్యత్వమనే అర్థంలో ప్రయోగింపబడుతుంది. ఈశ్వరీయ శక్తిని దేవతలంటారు. వాటిని గురించి చిన్నపరిచయం–

సర్వభూతేష్వాత్మతయాద్యోతతే స్తూయతే స్తుత్యైః
సర్వత్ర గచ్ఛతి తస్మాద్దేవః – (శబ్ద కల్పద్రుమ – 741 పేజీ)

అతడు సమస్త ప్రాణులను ఆత్మరూపంతో ప్రకాశితం చేస్తాడు. స్తోత్రాలతో స్తుతింపబడతాడు. సర్వత్రా వ్యాపించి ఉంటాడు. అందువల్ల అతడిని దేవతయని పిలుస్తారు.

ఏకోదేవః సర్వభూతేషుగూఢః, సర్వవ్యాపీ సర్వభూతాంతరాత్మా
కర్మాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీచేతాకేవలో నిర్గుణశ్చ
– (శ్వేతాశ్వతరోపనిషత్తు – 6.11)

ఒకేదేవుడు సమస్త ప్రాణులయందును సర్వవ్యాపియైన ఆత్మ రూపంలో ఉన్నాడు. అతడు కర్మలకు స్వామి, సర్వకర్మములకు నివాసభూతుడు. సర్వసాక్షి. సర్వులకు చేతన కలుగజేయువాడు, అనన్యుడు, నిర్గుణుడు.

సర్వద్యోతనాత్మకే ఆత్మని పరమేశ్వర అని మహీధరుడంటాడు. అంటే సర్వప్రకాశములలో, ఆత్మలో, దేవతలలో, పరమేశ్వరార్థంలో దేవశబ్దం ప్రయోగింపబడుతుంది.

దీవ్యతే క్రీడతే యస్మాద్రోచతే ద్యోతతేదివి
తస్మాద్దేవ ఇతిప్రోక్తః స్తూయతే సర్వదేవతైః ॥

ఏకారణము స్వర్గమందు క్రీడ చేస్తుందో, ప్రకాశం చేస్తుందో, ఈ కారణంతో దేవ అని అంటారు. సర్వదేవతలు స్తుతిచేస్తారు.

దేవోదానాద్వాదీపనాద్వా ద్యుస్థానే భవితివా

దానార్థంలో, ప్రకాశార్థంలో, స్వర్గార్థంలో దేవశబ్ద ప్రయోగం చేయబడుతున్నది.

రజ్వాకారాద్దీవ్యతి, ప్రకాశయతీతిదేవః
ధ్యాతృ హృదయార విందమధ్యే క్రీడతీతిదేవః
దీవ్యతి నందయ తీతిదేవః అఖండానందైకరస ఇత్యర్థః – (సంధ్యాభాష్యం)

స్వర్గంలో రజ్జువు ఆకారంలో ఏది ప్రకాశిస్తుందో, అది దేవత ధ్యానం చేసేవాని హృదయకమలంలో ఏది క్రీడిస్తుందో, అది దేవత ఎవరు ఆనందింప జేస్తారో వారు దేవతలు. భక్తులను ఆనందింప చేయటంవల్ల అఖండానందం ఏకరసమవుతుంది.

దేవస్యయొక్క సిద్ధి

దివు, క్రీడా, విజిగీషా, వ్యవహార, ద్యుతి, స్తుతి, మోద, మద, స్వప్న, కాంతి, గతిషు పచాద్యచ్ ప్రత్యయః, దీవ్యతి, ప్రకాశతే, చరాచరం జగత్ సదేవః, ప్రకాశరూపంవా.

క్రీడ, జయించాలనే కోరిక, వ్యవహారం, ద్యుతి, స్తుతి, మోదము, మదము, స్వప్నము, కాంతి, గతి, ఇత్యాద్యర్థములలో వీటన్నిటితో అచ్ ప్రత్యుత్యయమై దేవత ఏర్పడుతుంది. చరాచరజగత్తును ప్రకాశింపజేయునది, ప్రకాశ స్వరూపమైనది దేవత.

దేవస్యేతి తు వ్యాకరోత్యమరతాం మర్త్యో పి సంప్రాప్యతే
దేవానామివశుద్ధ దృష్టి కరణాత్సేవోపచారాద్భువి
నాంస్వార్థం పరమార్థ కర్మకరణాత్ దీనాయ దానాత్తథా
బాహ్యేభ్యంతర మస్యదేవభువనం సంసృజ్యతే చైవ హి

– గాయత్రీ గీత. 9

దేవస్య అనేపదం చెప్పేది, మరణ ధర్మంగల మనుష్యుడుగూడా అమరత్వం, అంటే దేవత్వాన్ని పొందగలడు. దేవతలతో సమానంగా శుద్ధ దృష్టిని కలిగి ఉండటంవల్ల, ప్రాణులకు సేవచేయటంవల్ల పరమార్థ కర్మ చేయటం వల్ల, బలహీనులకు సహాయం చేయటంవల్ల, మనుష్యుని లోపల, వెలుపల దేవలోకం సృష్టింపబడుతుంది.

7. ధీమహి, అంటే ధ్యాన – ధారణ

ధీమహి శబ్దం ధ్యానం చేయమంటుంది. ధ్యాన చమత్కారాలు సుప్రసిద్ధమైనవి. ఏ వస్తువును మనం ధ్యానిస్తుంటామో, దానిమీద మనస్సు నిలుస్తుంటుంది. మనస్సు నిలవటంవల్ల ఆ వస్తువుమీద రుచి ఏర్పడుతుంది. రుచి కలగటంవల్ల దాన్ని పొందాలనే వాంఛ పెరుగుతూ ఉంటుంది. ఈ కోరికతో ప్రయత్నం ఉత్పన్నమవుతుంది. ఈ ప్రయత్నం కోరుకున్న వస్తువును పొందునట్లు చేస్తుంది. ధ్యానం విత్తనమైతే, సాఫల్యత దాని ఫలం. విత్తనం మొలకెత్తి మొక్కగా, మానుగా పరిణతి చెంది పండ్లనిస్తుంది. విత్తనం లేనిది వృక్షమేలేదు. ఫలమూ ఉండదు.

విత్తనాలు చల్లినా కొన్నిసార్లు అవి మొలకెత్తవు. మొలకెత్తినా ఎండిపోతాయి. దీనికి కారణాలు చాలా ఉన్నాయి. విత్తనంలో ప్రాణంలేక పోవచ్చు. భూమి సారవంతమైనది కాకపోవచ్చు. ఋతువు అనుకూలం కాకపోవచ్చు. ఎరువు, నీరు సక్రమంగా అందకపోవచ్చున. పురుగులుగానీ పక్షులుగానీ తినివేస్తుండవచ్చు. పశువుల బారిని పడవచ్చు. ఏది ఏమైనా మొక్కమొలిచి, చెట్టుపెరిగి, కాపుకాసిందంటే దానికి మూలం విత్తనమే.

ఏ పని చేయాలన్నా మొదట సంకల్పం ఉండాలి. దానికి అనుగుణంగా పథకం వేయాలి. అప్పుడు దాన్ని క్రియారూపంలోనికి తేవాలి. ధ్యానంలో ఈమనో వైజ్ఞానిక, మానసిక శాస్త్ర పక్రియపని చేస్తూ ఉంటుంది. **ఏదో ఒక సత్యంమీద మనోభావాలను కేంద్రీకరించటం ధ్యానమని పిలువబడుతుంది.** మనస్సులో చెల్లా చెదురుగా ఉన్న భావాలను ఒకచోట కేంద్రీకరించటం ధ్యానంవల్ల కలిగే గొప్ప ప్రయోజనం. ఈ అభ్యాసమే యోగసాధన. పతంజలి మహర్షి యోగదర్శనంలో చిత్త వృత్తి నిరోధమే యోగమంటారు. ధ్యానంతో ఈసాధన జరుగుతుంది. ఏకాగ్రత వస్తుంది. మనస్సుకు నిలకడ, మనస్సుమీద నియంత్రణ వస్తాయి. ఈ ఏకాగ్రత మహాశక్తివంతమైనది. దీనివల్ల ఎన్నో అద్భుతాలు జరుగుతాయి.

ధ్యానంచేసే మరొకమేలు, ఏవస్తువునైతే మనం ధ్యానిస్తామో అది రూపుదిద్దుకుని కోరికగా అవతరిస్తుంది. ధనంమీదనో స్త్రీమీదనో ధ్యాస నిలిపితే అంతఃకరణ మలినమై నీచప్రవృత్తి కలుగుతుంది. గాయత్రీమంత్రం మొదటి సగంలో, ఆ సవిత, వరేణ్య, భర్గ, దేవశక్తులుగల పరమాత్మను ధ్యానించే ప్రక్రియ జరుగుతుంది. అందువలన ఈశ్వరుని ఆశక్తులను ఆకర్షించుకుంటాం. దీని పరిణామంగా, మనం, కాంతిని, శ్రేష్ఠతను, ఇంద్రియ నిగ్రహాన్నీ, దివ్యత్వాన్ని మనలో ఎక్కువ పరిమాణంలో ధారణచేస్తాం. చివరికి, మనం సత్య, శివ, సుందరశక్తితో పడుగు, పేకలవలె కలిసిపోతాం. ధీమహి అంటే అర్థం, ధ్యానంచేసి ఆ తత్వాన్ని ధారణ చేయటం. మనస్సు ఏపనిలో నిమగ్నమైతే, శరీరంలో అవయాలన్నీ ఆవైపుకే మొగ్గుతాయి. ఏ సత్యాలను మనం ధ్యానిస్తూ ఉంటామో, అవే మనలో ప్రకాశిస్తాయి.

ధ్యానహేయాస్త ద్వృత్తయః – యోగదర్శనం – 2/11

ధ్యానం ద్వారా నీచభావాలను విసర్జించాలి.

రాగోపహతిర్ధ్యానమ్ – సాంఖ్యదర్శనం – 3/30

ఏ వస్తువు మీదనైనా శ్రద్ధ కలిగి ఉండటం ధ్యానం.

ధీమహి ఆత్మనా ఆత్మరూపేణ ధ్యానంకృతా
ధ్యానం నామ సర్వశరీరేషు చైతన్యైక తానతా ॥

ఆత్మరూపం ద్వారా మనం ఆత్మను ధ్యానంచేస్తున్నాం. సమస్త శరీరంలోనూ చైతన్యాన్ని వ్యాపింజేయటం ధ్యానంగా చెప్పబడుతున్నది.

వయం ధ్యాయేన ధ్యేయతయామనసా ధారయేమ
నా వయం ఉపాసీమహి ఉపాస్మహేవా

మనం మనస్సులో ధ్యానవస్తువును ధారణచేస్తుంటాం. లేదా ఉపాసన చేస్తుంటాం.

ధ్యాయతే అనయాధ్యానం వాధీః
ధ్యాయతే సంప్రసారణం చ ఇతి
ధియః సంప్రసారణే ఇతిదీర్ఘః - నిర్ణయకల్పవ్యాఖ్య - సంభా.

దేనిద్వారా ధ్యానం చేయబడుతుందో దానిని ధ్యానము లేదా ధీః అని చెప్పుకుంటాము.

ధ్యానేన లభతే మోక్షం, మోక్షేణ లభతే సుఖం
సుఖేనానంద వృద్ధిః స్యా, దానందో బ్రహ్మవిగ్రహః

రుద్రయామిళోత్తర తంత్రం. పట. 24/139-140లో చెప్పినట్లు, ధ్యానంతో మోక్షం లభిస్తుంది. మోక్షంతో సుఖం కలుగుతుంది. సుఖంతో ఆనందాభివృద్ధి జరుగుతుంది. ఆ ఆనందమే బ్రహ్మ స్వరూపం.

బ్రహ్మైవ సాక్షిరూపమితి, తల్లక్షణతయా ధ్యాతితముపపన్నమితి
- నిర్ణయక

బ్రహ్మమే సాక్షీరూపము. ఈ లక్ష్యంతో ధ్యానం చేయటం సక్రమమైన పద్ధతి.

అహం బ్రహ్మేతి ధీమహి అని అగ్నిపురాణంలో చెప్పినట్లు నేనే బ్రహ్మమునని బ్రహ్మరూపాన్ని ధ్యానం చేస్తున్నాను.

ధీమహియొక్క సిద్ధి (నిరూపణ)

ధీంగ్ ఆధారే, లింగ్ బహుళం ఛంధసీతి వికరణస్య
లుకాధ్యాతృ ధ్యేయ వ్యాపారాభిన్నత్వేన ధ్యానమ్
- గృహ్యాపరిశిష్టే నయనం

ఆధార శబ్దంలో ధీంగ్ ధాతువు నుండి (లింగ్ బహుళం ఛందసీ), ఈ సూత్రంలో వికరణతోపాటు ధ్యానం ఏర్పడుతూ ఉంటుంది. దీని అర్థం, ధ్యానం చేసేవానికి, ధ్యానింపదగినట్టి వస్తువునకు అవిభక్తమైన సంబంధం ఏర్పడటమే ధ్యానం.

ధ్యై – చింతాయామ్ ధ్యాయతేర్లింగ బహుళం ఛందసీతి
సంప్రసారణమ్ అవ్యత్యయే నాత్మనేపదమ్ ధ్యాయామః,
చింతయామః నిగమ నిరుక్త విధాన రూపేణ చక్షుషా
నిదిధ్యానం తద్విషయం కుర్మః ఇతి – (భరద్వాజ గృహపరిశిష్టం)

చింతన అర్థంలో ధ్యైధాతువు నుండి (బహుళం ఛందసి) ఈ సూత్రంతో ప్రసారం చేయబడి క్రమం లోపించి ఆత్మపదమైనది. దీని అర్థం, వేదం, వేదాంగం, రీతి, రూపనేత్రాలతో ఆ స్వరూపాన్ని పలుమారు తలుస్తున్నాను. ధ్యానం చేస్తున్నాను.

ఆత్మ కల్యాణానికి శ్రేయస్కరమైన ఆ ఆలోచనలనే మనం, మన ధ్యాన క్షేత్రంలో ప్రతిష్ఠించుకోవాలని ధీమహి శబ్దం ఆదేశం. ధ్యానం, ఆలోచన, సౌభాగ్యం, సంకల్పం, స్మృతి, ఊహ, అభిరుచి, ఇచ్ఛల అంతర్భూమిలో ఎటువంటి ఆదర్శం నాటబడుతుందో, ఏదిశలో అది ఆచరింపబడుతుందో అదే ఆధారంగా జీవిత కార్యప్రణాళిక రూపొందించబడిందో, అవే పరిణామాలు కలుగుతాయి. అందువల్ల ధ్యానక్షేత్రం అతిపవిత్రంగా ఉండాలి. మనమెదడులో, మనస్సులో తత్ (ఈశ్వరీయ), సవితః (తేజస్సుగల), వరేణ్యం (శ్రేష్ఠమైన), భర్గః (శక్తిశాలియైన), దేవస్య (దివ్యమైన) యొక్క ధీమహి (ధారణ) జరగాలి. అప్పుడే మనం గాయత్రియొక్క లక్ష్యాన్ని పొందగలం.

ధీమహి సర్వవిధం శుచిమేవ శక్తి చయ, వయ మిత్యుపదిష్టాః, నోమనుజోలభతే సుఖశాంతి మనేన వినేతి వదంతి హివేదాః, గాయత్రీ గీతలో చెప్పినట్లు మనందరమూ, హృదయాలలో అన్నిరకాల పవిత్ర శక్తులనూ, ధారణ చేయాలని ధీమహియొక్క ఆశయం. ఇది లేకుండా మానవుడు సుఖ, శాంతులను పొందజాలడని వేదాలు పేర్కొన్నాయి.

8. ధియః అంటే సద్బుద్ధి కొరకు ప్రార్థన

"ధీః" అంటే బుద్ధి. బుద్ధికి ఎన్నో స్థాయిలున్నాయి. ఎన్నో పేర్లున్నాయి. తెలివితేటలు, కుశాగ్రబుద్ధి, నైపుణ్యం, ప్రతిభ, చురుకుతనం, దూరదృష్టి వంటి మాటలు బుద్ధికి అర్థాలుగా ప్రత్యేక సందర్భాలలో ఉపయోగిస్తాం. సాధారణంగా మస్తిష్కబలాన్ని బుద్ధి అంటారు. ఎవరిమెదడైతే ఎక్కువశక్తిశాలిగా, సూక్ష్మంగా, స్ఫూర్తివంతంగా

ఉంటుందో, అతడిని బుద్ధిమంతుడంటారు. ఎవరికి ఈ లక్షణాలుండవో వాడిని మూర్ఖుడంటారు.

కాని ఈ నిర్వచనం అత్యంత స్థూలమైనది. ఎంతో అస్పష్టమైనది. ఎంతోమంది జిత్తులమారులు, మోసగాళ్లు జూదగాళ్లు మనుషులలో ఉంటారు. దుర్మార్గం, కపటం, మోసం చేసేవారు. అబద్ధాలకోరులు వదరుబోతులు, దుష్టులు ఉంటారు. వీటన్నిటికీ కారణం ఆ మనిషి మస్తిష్కప్రభావం. మెదడులేకపోతే చురుకుతనం, వ్యర్థప్రలాపాలు, ప్రపంచ జ్ఞానం, ఆలోచనలు, ఇతరులను వశపరచుకోటం, ఇవన్నీ జరుగవు.

అటువంటి పనికిమాలిన, దుర్మార్గపు తెలివితేటలు ఉండటంకంటే, లేకపోవటమే మంచిది. గాయత్రీమంత్రం ఇటువంటి తెలివి తేటలను యాచించదు. ఇటువంటి తెలివితేటలు గలవారు కళాశాలల్లో, వ్యాపార స్థలాలలో, మోసగాళ్ల గుంపులలో, నిపుణుల సమూహాలలో, దేశ సంచారంలో, ఎటువంటి వారు ఆరంగంలో నిపుణులతో కలిసి నివాసం చేస్తూ తెలియనిది నేర్చుకుంటుంటారు. ఏజాతి పక్షులు ఆజాతి పక్షుల గుంపులో కలిసిపోతారు. ఇటువంటి చిన్న విషయానికి ఆత్మపోయి పరమాత్మతో మొరపెట్టుకోనవసరంలేదు.

ఆత్మకు అన్నిటికంటె ఎక్కువగా అవసరమైనది సద్బుద్ధి దీనినే "ధియః" అంటారు. ఇది లేకపోతే దుర్బుద్ధి మనలను అధః పాతాళానికి అణగద్రొక్కి వేస్తుంది. నారకీయమైన పరిస్థితులలోనికి దిగజారుస్తుంది. దీనితో కృత్రిమ పరిస్థితులకు బలియైన ఆత్మప్రతిక్షణం అలమటిస్తూ ఆక్రందిస్తుంది. ధనం, సంపద ప్రోగుపడితే ఇంద్రియాలు ఏదో ప్రతిష్ఠను, ఆనందాన్ని పొందుతుంటాయి. (మనస్సు గూడా ఆరవ ఇంద్రియం). కాని ఆత్మమీద అలవికానిబరువునుచేసి అణగద్రొక్కుతాయి. ఆ బరువు భరించలేక ఆత్మవిలవిలలాడుతుంది. ఈ పరిస్థితి నుండి రక్షించుప్రభూ, రావే ఈశ్వర, కావవే వరద! అని గావుకేకలు పెడుతుంది. సద్బుద్ధి లోపంతో ధీశాలికాలేక ప్రతిక్షణం నేను గాయపడి, బాధపడుతున్నాను, కాబట్టి నాపై కృపజూపి "ధియః"ను ప్రేరేపించండి. ధీ 'తత్వంతో నా జీవితాన్ని పరిపూర్ణం చేయండి. ఈ దుర్బుద్ధి నుండి విముక్తి కలిగించండి. అని వేడుకుంటుంది. దివ్యజీవితాన్నందానీయమని ప్రార్థిస్తుంది.

గాయత్రి ప్రథమార్థంలో ఆ సవితా, వరేణ్య, భర్గ, దేవుని ధ్యానం చేయబడుతుంది. ఈ ధ్యానంవల్ల ప్రయోజనమేమిటి? ఎందుకు చేస్తున్నాము? దీనికి జవాబు ఉత్తరార్థంలో దొరుకుతుంది. ధియః అంటే సద్బుద్ధి ప్రాప్తి అని స్పష్టమవుతుంది. గాయత్రి పరమాత్మను చేరుటకు అన్నిటికంటే గొప్పమంత్రం. దాని లక్ష్యం, ప్రయోజనం

గూడా చాలాగొప్పవి. సద్బుద్ధిని పొందటం సర్వోత్తమమైన ఉపలబ్ధి. ఆలాభప్రాప్తికోసం ఆత్మయొక్క తృష్ణను, వాంఛను, ఆక్రోశాన్ని గాయత్రి తెలియజేస్తుంది.

గాయత్రిలోని ధీశబ్ద ప్రయోగం సద్బుద్ధిని పొందటానికి జరుగుతున్నది. దీనికి దృష్టాంతాలు కొన్నిటిని ఈ విధంగా చూడవచ్చు.

ధీ శబ్దం బుద్ధిని, కర్మను గూడా తెలుపుతుంది.

బుద్ధయోవైధియః, అంటే తెలివియే ధీ అనేది మైత్రేయ వాక్యం. ధర్మాది విషయాబుద్ధిః, ధర్మానికి సంబంధించిన బుద్ధిని ధీః అంటారు యాజ్ఞవల్క్యులు. ధియో ధరణ వత్యోబుధయః అని విష్ణుభాష్యం. అంటే గ్రహించే తెలివిపేరు ధియః . అటులే కర్మాణిధియః, కర్మలను బుద్ధి అంటారని అధర్వణ వేదంలో పేర్కొనబడింది.

వేద, శాస్త్రాలను తెలివితో చిలికి, వెన్నతో సమానమైన శ్రేష్ఠ తత్వాలను తెలుసుకోవాలని ధియః అనే పదం మనను ఆదేశిస్తుంది. పవిత్రమైన బుద్ధితోనే సత్యం తెలుస్తుంది.

9. యోనః అర్థమీమాంస

యోనో వాస్తితుశక్తి సాధనచ యోన్యూనాధికాశ్చాధవా
భాగం న్యూనతమం హి తస్య విదధేమాత్మ ప్రసాదాయచ
యత్పశ్చాదవశిష్ట భాగమఖిలం త్యక్త్వా ఫలాశాంహృది
తద్ధీనేష్వఖిలాష తత్సువితరేదేయే శక్తిహీనాః స్వయమ్

అని గాయత్రీ గీత వివరిస్తుంది. యోనః పదతాత్పర్యం, మనవద్దగల శక్తులు, సాధనాలు తక్కువగావచ్చు ఎక్కువగావచ్చు, కాని వాటిలో అత్యల్ప భాగాన్నే మన అవసరాలకు వినియోగించుకోవాలి. మిగిలిన దానిని బలహీనులకు పంచిపెట్టాలని.

యః అంటే అర్థం ఏ. ఈ ఏ గుర్తు పరమాత్మ సంకేతం. గాయత్రీమంత్ర పూర్వార్థంలో ఏసవితా, వరేణ్య, భర్గ, పరమాత్మ వర్ణన ఉన్నదో, ఆ గుణాలుగల ఏ పరమాత్మ ఉన్నాడో, ఆయన గురించి ప్రార్థన చేయబడింది. చర్విత చర్వణం చేయటంకంటే ఇక్కడ కేవలం యః శబ్దంతో చెప్పవలసింది చెప్పబడింది. ఏ పరమాత్మ, ఆశక్తులుగలవాడు, ఉన్నాడో అతడు మనకొరకు ధియః తత్వాన్ని ప్రసాదించుగాక.

య ఇతిలింగ వృత్యయః యద్భర్గః యః భర్గోవా, అనిసాయణ మహీధర భాష్యం. అంటే, లక్షణ క్రమం లోపించటంవల్ల యత్ ధర్మం లేక భర్గ అవుతుంది.

యః శబ్దశ్చ యదిత్యర్థే లింగ వ్యత్యయతో భవేత్, లక్షణక్రమం లోపించటంవల్ల యః శబ్దం యత్ అవుతుందని భారద్వాజ ఉష్ణవులు అంటారు. యః ప్రత్యగ్రూపః నిర్ణయ కల్పం, యః ప్రత్యక్ష ఆత్మ రూపం. ఈ విశుద్ధ ఆత్మనే పరమాత్మ అంటారు. యత్స్య జ్ఞానాది లక్షణం, యః సత్యజ్ఞాన రూపుడైన బ్రహ్మమని విద్యారణ్యస్వామి అంటారు. యః సవితాదేవః, యః సవితాదేవత, అని సాయణ మహీధరభాష్యం.

యోన్తః సుఖోన్తరా రామస్తథాన్తర్జ్యోతిరేవయః
సయోగీ బ్రహ్మ నిర్వాణం బ్రహ్మ భూత్యోధి గచ్ఛతి.

ఏ పురుషుడు నిర్ణయించుకుని, అంతరాత్మలోనే సుఖవంతుడో, ఆత్మలోనే ఆరోగ్యవంతుడో, ఆత్మలోనే జ్ఞానవంతుడో, అటువంటి ఆ బ్రహ్మభూతుడైన యోగి బ్రహ్మసుఖాన్ని పొందుతుంటాడు.

యః పరమాత్మ మన అంతఃకరణలో నిశించుగాక, అని ఆయనను ధారణ చేయాలి. ఆయన పూజాబలం నౌకగా, మనం జీవన సముద్రాన్ని దాటాలి. అని యః పదం భావం.

నః శబ్దంయొుక్క సందేశం

నః అంటే అస్మదీయాః అంటారు తారానాధులు. అంటే మనందరియొక్క అని అర్థం. నః అస్మాకం, నః అంటే మనయొక్క, అంటారు సాయణ మహీధర భాష్యంలో నః శబ్దం బహువచనం. నేను ఏకవచనం. మేము బహువచనం. ఇక్కడ మా కందరకూ సద్బుద్ధి నీయమని యాచిస్తున్నాం. ఇది మన ఒక్కరికేగాదు, మొత్తం సమాజ సభ్యులందరికీ సద్బుద్ధి లభించాలి. మానవుడు సామాజిక జీవి. విస్తృతియే దాని గౌరవం. ప్రపంచాన్ని తమ కుటుంబంగా భావించినవారు, వసుధైవ కుటుంబక భావన కలవారు అహంభావాన్ని అతిక్రమిస్తారు. వీరు ఔదార్యం గలవారు. ప్రపంచంలో ఎవని అహం ఎంత గొప్పదో, ఎవరు తన ఆత్మనెంత విస్తృతం చేసుకుంటాడో, అతని ఆత్మజ్ఞానం అంతగా వికశిస్తుంది.

మానవుడు ఒకటికాదు. అనేకం. అతడికి పంచకోశాలు, ఐదు శరీరాలున్నాయి. అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ ఆనందమయ కోశాలని ఐదుకోశాలను మానవుడు ధరించి ఉన్నాడు. ఇవన్నీ ఆరోగ్యంగా ఉండటం తప్పనిసరి. ఏ ఒక్కటి ఆరోగ్యాన్ని కోల్పోయినా, రోగగ్రస్తమైనా, దుర్బుద్ధి గ్రస్తమైనా మిగిలినవి ఆరోగ్యంగా ఉండలేవు. అంతఃకరణ చతుష్టయంలో మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారమని నాలుగున్నాయి. వీటిలో ఏ ఒక్కటి గాయపడినా వైకల్యం కలుగుతుంది.

హృదయం, ఊపిరితిత్తులు, అన్నకోశం, ప్రేగులు, కాలేయం, మూత్రపిండాలు, మెదడు మొదలైన అవయవాలలో గడబిడ కలిగితే ఇతరావయవాలు సరిగా పనిచేయవు. ఏ విషయం మన ఆంతరంగిక స్థితిలో ఉన్నదో, అదే విషయం మన బాహ్యజీవనంలో చరితార్థమవుతూ ఉంటుంది. మన కుటుంబ, సామాజిక, రాజకీయ సుఖ, శాంతులతోపాటు వ్యక్తిగత సుఖశాంతులను కలిగి ఉంటాం. ఏ కుటుంబసభ్యులు దుర్బుద్ధిని కలిగి ఉంటారో, ఏ సమాజంలో దుర్బుద్ధి వ్యాపించి ఉంటుందో, ఏ దేశంలో దుర్బుద్ధి, అరాజకత్వం వ్యాపించి ఉంటుందో, వాటి మధ్యలో నివశిస్తూ ఏవ్యక్తియైన సుఖ, శాంతులతో ఉండలేడు. కాబట్టి, సంకుచిత వలయంలో 'నేను' శబ్దాన్ని ప్రయోగించక గాయత్రిలో మేము (నః) శబ్దం ప్రయోగింపబడింది. ఈ సద్బుద్ధిని గురించిన ప్రార్థన నా కొరకేనని పరిమితం చేయబడక, మా కొరకని విస్తృతంచేసి ప్రయోగింపబడింది. కారణం, అందరి సద్బుద్ధి మీదనే మన సుఖ, సౌభాగ్యాలు ఆధారపడి ఉన్నాయి.

పొరుగింటి పూరికప్పు కాలిపోతున్నప్పుడు, మన ఇల్లు సురక్షితంగా ఉండదు. పట్టణంలోనో, పేటలోనో కలరా, ప్లేగు వ్యాపించినప్పుడు మన కుటుంబం సురక్షితంగా ఉండదు. అరాజకత్వం, విప్లవం, కొట్లాట, దాడి, జరిగినప్పుడు మన ప్రాణాలు సురక్షితంగా ఉండవు. దుర్మార్గుల మధ్య జీవించవలసివస్తే మన పరిశుద్ధ మనస్సుగూడా భయభ్రాంతం కాదని చెప్పలేం. ఈ విషయాలన్నిటినీ మనసులో ఉంచుకుని ఆలోచిస్తే వ్యక్తి తుచ్ఛమైన స్వార్థం నిజమైన స్వార్థం కాదని తెలుస్తుంది. అందరి స్వార్థంలోనూ తమ స్వార్థాన్ని చూచుకోవాలి. అందుకే బుద్ధ భగవానులంటారు. ఏ ఒక్క ప్రాణి బంధనంలో బందీ చేయబడి ఉన్నా నేను నాముక్తిని కోరనని. సామూహిక సుఖం ముందు వ్యక్తిగత సుఖం తుచ్ఛమైనది. ఎందరో సిద్ధులు, మహాపురుషులు స్వర్గసుఖం కంటే సేవకే ప్రాముఖ్యతనిచ్చారు. నః శబ్దం మనందరిక సద్బుద్ధికావాలని ప్రార్థన చేస్తుంది.

10. ప్రచోదయాత్ – ఉజ్జ్వల భవిష్య సద్బుద్ధిప్రేరణ

గాయత్రీ మహామంత్రం అత్యంత అసాధారణమైనది, అత్యంత ప్రభావశాలి. దీని ప్రతియొక్క శబ్దంలోనూ ప్రాణం నిండి ఉన్నది. ప్రతి అక్షరం బ్రహ్మాస్త్రమంత శక్తిశాలి. ఇరువదినాలుగు అక్షరాలుగల సంపూర్ణ ధర్మశాస్త్రమిది. ఇందులో ఆఖరి అంశం "ప్రచోదయాత్" ఈ శబ్దం రహస్యమైన, అత్యంత శక్తివంతమైన, సారగర్భితమైన అర్థాన్ని కలిగినది.

ప్రచోదయాత్ అంటే అర్థం, ప్రేరణనివ్వటం, కలపటం, వృద్ధిచేయటం. గాయత్రితో ఆ సవితా వరేణ్య భర్గదేవుల ధ్యానాలు చేస్తాం. **ఈ ధ్యానాలెందుకు చేయాలంటే, అందులో భగవంతునివద్ద సద్బుద్ధి యాచింపబడుతున్నది. కాని అది నేటి దీన, హీనయాచన, అడుక్కోటం కాదు. మీదుమిక్కిలి, వైదిక సంస్కృతికి అనుగుణంగా ఆత్మగౌరవంతో కూడిన తలంపుతో చేసేది. దారిద్ర్యంలో మునిగి తేలుతూ, బిచ్చమెత్తుకోవటమనేది భారతీయ సంస్కృతిలోలేదు.**

ప్రచోదయాత్ అని, భగవంతుడు మనబుద్ధి శక్తులను ప్రేరేపించాలని ప్రార్థన చేస్తున్నాం. ఆయన మనబుద్ధికి ప్రేరణను కల్పించాలి. దీనితో ఉత్సాహవంతులమై, మనం, మన అంతఃకరణల నిర్మాణానికి ఏకమవుతాం. మన దుర్బుద్ధితో పోరాడి దానిని అంత మొందిద్దాం. దాని స్థానంలో సద్బుద్ధిని స్థాపించటానికి గట్టి ప్రయత్నంచేద్దాం. భారతీయ సంస్కృతి కర్మవాద సంస్కృతి. (కర్మఫలం అనుభవించక తప్పదనే (ప్రారబ్ధవాదం) దానిలో పురుషార్థం ప్రయత్నం, సంఘర్షణ, పరిశ్రమచేసికోరుకున్న వస్తువులను పొందే ఆదేశం ఉన్నది. భగవంతుని గురించి ఏ ప్రార్థన చేసినా అందులో ఆయన ఆశీస్సులు, మార్గదర్శనం, నేతృత్వం కోరుకుంటాం. గౌరవింపదగిన పెద్దల నుండి గూడా శుభకార్యాల ప్రారంభంలో ఇదేవిధంగా ఆశీర్వాదం యాచిస్తాం. బాల, బాలికలు పరీక్షలు వ్రాయటానికి వెళ్లేటప్పుడు పెద్దలనుండి, ఉత్తీర్ణులు కావాలనే ఆశీర్వాదాన్ని యాచిస్తారు. ఆశీర్వాదం పొందిన విద్యార్థిలో ఉత్సాహం, సంతృప్తి పెరుగుతాయి. అతడు పరీక్షలో ఉత్తీర్ణుడవుతుంటాడు. తాను ఎట్టి ప్రయత్నం చేయకుండానే, కేవలం ఆశీర్వాదశక్తితో ఉత్తీర్ణత పొందినట్లు యోగ్యతా పత్రం లభించాలని కోరుకుంటే అదితగని ఆశ.

భగవదనుశాసనం ప్రకారం కర్మతోపాటు ఫలితంగూడా కలుపబడింది. ప్రయత్నమనే రజ్జువుతో సాఫల్యత బంధింపబడి ఉంటుంది. ప్రారబ్ధం, భాగ్యం రూపంలో మన ఎదుట సిద్ధంగా ఉన్నది. ఒకప్పుడు చేసిన కర్మఫలం. కాలాంతరంలో కర్మపరిపక్వం అయినప్పుడది భాగ్య (అదృష్ట) మనబడుతుంది. అదృష్టానికి కారణం భగవంతుని కృపకాదు. మన పూర్వకర్మయే అదృష్టంగా పరిణమిస్తుంది. పరిపక్వమైనపుడది ప్రారబ్ధం భగవంతుడికెవరి మీద కోపమూలేదు. ప్రసన్నతాలేదు. ఆయనకు ప్రాణులందరూ సమానమే. అందరికీ ఆయన సమానమైన అవకాశాలనూ, అధికారాలనూ ఇచ్చాడు. సత్కర్మగానీ, దుష్కర్మగానీ ఏదైనా చేసే స్వాతంత్ర్యాన్నిచ్చాడు. కాని కర్మఫలం మాత్రం అతడి చేతుల్లోలేదు. తాను చేసిన కర్మలకు ఫలితం అనుభవించవలసిందే. కర్మణ్యేవాధికారస్తే మాఫలేషుకదాచన.

గౌరవనీయులైన పెద్దలనుండి గానీ భగవంతుని వద్దగానీ ఆశీర్వాదాన్ని యాచించటమే సరియైన పద్ధతి. ఎందుకంటే వారి అంతః కరణాలు నిరంతరం సత్ప్రయత్నం చేసేవారివైపు ప్రవహిస్తుంటాయి. మనం సన్మార్గం వైపు పురోగమిస్తుంటే, వారి ఆశీర్వాదం మరింతగా చోదనం చేస్తుంది. అంటే వేగంగా నడిపిస్తుంది. అప్పుడు త్రోవలోగానీ, సోమరితనంగా, నిర్లక్ష్యంగా కూర్చున్నాగానీ ఆశీర్వాదం నిష్ఫలమే. కర్మఫల సిద్ధాంతం అతిక్రమించరానిది. భగవంతుడు గూడా అందులో జోక్యం చేసుకోడు.

ప్రార్థన అంటే శ్రద్ధా పూర్వకంగా మంత్రోచ్చారణతో కోరిన వస్తువును శుద్ధి చేసుకుని, మనలో స్థాపించుకుని, మన స్వభావాలు దానికనుగుణంగా మార్చుకుని, కోరిన కోరికను తీర్చుకోటానికిగాని, ఆలోచన, ఆచరణలను భూమికను, అంతః కరణను సిద్ధం చేసుకోటం. అప్పుడు దివ్యశక్తులు మనకు ఆశీర్వాదాన్ని, ప్రేరణను, ప్రోత్సాహాన్ని అందిస్తాయి. ఈ సూక్ష్మప్రసాదం మన ప్రవృత్తులను మలచటంలో సహాయపడుతుంది. దాని మహిమ అసాధారణమైనది. విశ్వాసబీజాన్ని నాటి, ఆలోచనలు, స్వభావంగూడా తదనుగుణంగా మలుచుకుని, మన మనోభూమిని సారవంతంచేసి, ఆ బీజాలు మొలకెత్తి, పుష్పించి, ఫలించేటట్లు చేసేది ప్రార్థన. అది సమర్థవంతమైన, సంపూర్ణమైన, ధార్మిక, మనోవైజ్ఞానిక ప్రక్రియ.

గాయత్రీ మంత్రంలో ప్రచోదయాత్ శబ్దం ఎంతో భవ్యమైనది. ఆత్మగౌరవ పూరితమైనది. అది ఆత్మశక్తుల కోశాగారం. దానిలో అన్నితత్వాలూ సంసిద్ధమై ఉన్నాయి. వాటి సహాయంతో, కోరుకున్న అర్హతలను, వస్తువులను పొందవచ్చు. అందుకు ఎటువంటి యాచన చేయవలసిన పనిలేదు. బుద్ధిని పవిత్రం చేసుకుని, దుర్బుద్ధిని అరికట్టే చాకచక్యాన్ని పొందటానికి ప్రచోదయాత్ శబ్దం ప్రేరణను కలిగిస్తుంది. అటువంటి కుశాగ్రబుద్ధి మాత్రమేగాక, సద్బుద్ధికొరకై ప్రేరణను, ప్రోత్సాహాన్ని, ఆశీర్వాదాన్ని ప్రసాదించమని భగవంతుడిని వేడుకొంటుంది. దీనికోసం సంయమం, వ్రతధారణ, ఉపవాసం, స్వాధ్యాయం, సత్సంగం, సేవ వంటి సత్కర్మల నాశ్రయింపవలసి వస్తుంది. అయితే దాని ప్రేరణ మాత్రం భగవంతుని వద్ద నుండియే లభిస్తుంది. అంతఃప్రేరణ లేకపోతే పైన చెప్పిన కర్మకాండ మొత్తం పనికిరాకుండా పోతుంది. ఆత్మదర్శనంయొక్క, బ్రహ్మప్రాప్తియొక్క, దైవీ వరదానంకోసం అంతః ప్రేరణ కావాలి. దాని కోసమే భగవంతుని ప్రార్థించి యాచించటం. ఇదే ప్రేరణను ప్రచోదయాత్ శబ్దం బోధిస్తుంది. అందుకు ఈ క్రింది ఉదాహరణలు దృష్టాంతాలు చూడవచ్చు.

ప్రేరయతి అయమాశయః సర్వస్యాచేతనాయ
అచేతన చేతనోపి భగవాంశ్చాత్ర ప్రేరయతి ॥

అని విష్ణు భాష్యంలో చెప్పారు.

ప్రేరయతి శబ్దంయొక్క భావార్థం, సమస్త జడపదార్థములను, సమస్త చైతన్య సంపన్నులను కూడా భగవంతుడే చైతన్యవంతం చేస్తాడు ప్రేరేపిస్తాడు.

యోజయతి ధర్మార్థ కామమోక్షషు, చాస్మదాదీనాం. బుద్ధియే మనబుద్ధిని, ధర్మార్థ కామమోక్షాలతో కలుపుతుంది. (భరద్వాజయోయజ్ఞం)

చుద్ ప్రేరణే ప్రకర్షణే చోదయతి ప్రేరయతి సామహీధర

చుద్ ధాతువు ప్రేరేపించటాన్ని తెలుపుతుంది. కాబట్టి ప్రచోదయాత్ యొక్క అర్థం చక్కగా మా బుద్ధిని ప్రేరేపించు, అని

ప్రచోదయాత్ ప్రేరయేత్, ప్రచోదయాత్ అంటే ప్రేరేపించు. ప్రచోదయాత్, ప్రకర్షణ ప్రేరయతీ, సకలం కర్మానుష్ఠాన ప్రవీణాం దుష్కర్మ విముఖాం చాస్మద్ బుద్ధిం కరోతి వృత్తీః ప్రకాశయతీతివా, శ్రేష్ఠమైన విధంగా మా బుద్ధిని ప్రేరేపించు పవిత్ర కర్మలలో ప్రవీణులనుగానూ, దుష్కర్మలకు ప్రతికూలురనుగానూ చేసి, మంచి స్వభావాన్ని దేదీప్యమానం చేయమని ప్రార్థన. ఇది తైత్తిరీయ సంధ్యాభాష్యం.

ప్రచోదయాత్ స్వం త్వితరాంశ్చ మానవాన్
నరః ప్రయాణాయ చ సత్యవర్త్మని
కృతంహికర్మాఖిల మిత మంగినా
వదంతి ధర్మం ఇతిహి విపశ్చితః ॥

మానవుడు సత్యమార్గంలో నడుస్తూ ఇతరులనుగూడా సత్యమార్గంలో నడవమని ప్రేరణను ఇవ్వాలని ప్రచోదయాత్ అనేశబ్దం బోధిస్తుంది. ఈ విధంగా చేయబడిన పనులన్నిటినీ విద్వాంసులు "ధర్మం" అంటారు.